జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ఆదివారం | 29 | జూన్ | 2025 | పేజీలు: 08

## పీవీ మన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2





# పీజేఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి



**శేరిలింగంపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి):** నూతన ఫ్లైఓవర్ ను ప్రారంభించిన ముఖ్యమంతి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్న శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ లోగల గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్ 2 కొండాపూర్ వైపు ఎస్ఆర్ పిడి కింద రూ. 182.72 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 1.2 కి.మీ పొడవు 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్ లతో ఉన్న బైడైరెక్షనల్ పీజేఆర్ ఫ్లైఓవర్ ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శిలాఫలాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి,,చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు ..మిగతా 2లో

# ఆయిల్ ఫామ్ పంటల వల్ల అధిక లాభాలు

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ తోటను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే





**చేవెళ్ల జూన్ 28(ప్రజా జ్యోతి):** ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ ద్వారా రైతులకు అనేక రకాల లాభాలు చేకూరుతున్నాయని రైతులు ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో దేవుని ఎర్రవల్లి గ్రామ సమీపంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని ఫామ్ ఆయిల్ మొక్కలు నాటారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని స్థానిక ఎమ్మెల్యే, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ శాలువాతో సన్మానించారు.అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...నీటి వసతులున్న వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తే రైతులు ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు.ఆయిల్ పామ్ సాగుచేయాలనుకునే రైతులకు మొక్కలకు 90శాతం రాయితీ, డ్రిప్ ఏర్పాటుకు 80 శాతం నుంచి ..మిగతా 2లో

## శంషాబాద్‌లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి మొక్కలు పెంపకం

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన స్థానికులు

ఇంటి యజమాని తారకేశ్వర్ సింగ్‌పై కేసు నమోదు, అరెస్ట్

6





## ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్

భక్తులు, ప్రజలకు అమ్మవారి దర్శనం కల్పించాలి

విద్యుత్, త్రాగునీరు, శానిటేషన్ పై ప్రాధాన్యత ఇవ్వాలి

అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి

శాఖల వారీగా సమీక్షా నిర్వహణ

2

## పర్యావరణమే ప్రాణకోటికి మూలాధారం

శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్



3

## పీజేఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**మొదటి పేజీ తరువాయి...**

అనిల్ కుమార్ యాదవ్,ఎంబీసీ ఛైర్మన్ జెరిపేటి జైపాల్, మాజీ ఎమ్మెల్సీ దయాకర్,జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్, జిహెచ్ఎంసీ కమీషనర్ శ్రీ కర్ణన్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్, డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి,శేరిలింగంపల్లి నియోజకవర్గం తదితర డివిజన్ ల కార్పొరేటర్లతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఔటర్ రింగ్ రోడ్ నుండి కొండాపూర్ వరకు అత్యాధునిక మల్టీ–లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తైన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ ఫ్లైఓవర్ కు స్వర్గీయ జననేత పీ జనార్దన్ రెడ్డి నామకరణం చేసినందుకు ఎంతో సంతోషమని అన్నారు. ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో హైదరాబాద్ ప్రజలకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని, గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ భారీగా తగ్గుతుంది ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తదితర డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, శ్రేయోభిలాషులు,అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహాంకాళి అమ్మవారి బోనాల ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** ఉజ్జయిని అమ్మవారి బోనాలు, రంగం నిర్వహణ సందర్భంగా చేపట్టే ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. శనివారం దేవస్థానం ఆవరణలో వచ్చే జూలై 13, 14 తేదీలలో జరుగనున్న ఉజ్జయిని అమ్మవారి బోనాలు, రంగం నిర్వహణ సందర్భంగా చేపట్టే ఏర్పాట్లపై దేవాదాయ కమిషనర్ ఎస్ వెంకట్రావు, అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి తో కలసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాఖల వారీగా చేపట్టే ఏర్పాట్లలో సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. విఐపి లు తప్పక వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటోకాల్ తప్పక పాటించాలని సూచించారు. నిర్దేశించిన ప్రాంతాల్లో బారేకేడ్లు ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్, త్రాగునీరు తో పాటు ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు జరగాలని ఆమె సూచించారు. మెడికల్ శాఖ ద్వారా శిబిరాలు ఏర్పాటు చేయాలని వచ్చే భక్తులకు వైద్య సమస్యలు ఏర్పడితే మందులతో పాటు అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. దేవాలయం బయట ప్రాంతంలో నాలుగు ప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించాలని ఆమె సూచించారు. పాసుల విషయంలో అన్ని శాఖల అధికారులు ముందుగానే పోలీస్ శాఖను సంప్రదించాలని ఆమె సూచించారు. అమ్మవారి ఊరేగింపులో ఎలాంటి సంఘటన జరుపుకుండా విద్యుత్ వైర్లు ఉంటే ముందుగానే గుర్తించి చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. శివసత్తులు మధ్యాహ్నం ఒకటి నుండి సాయంత్రం 4 వరకు వచ్చే అవకాశాలు ఉన్నందున సజావుగా అమ్మవారి దర్శనం కల్పించే విధంగా చూడాలని సూచించారు. తాత్కాలిక మరుగుదొడ్లతో పాటు, టాయిలెట్స్ కూడా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాహనాల మళ్లింపు, పార్కింగ్ నిర్వహణ పై నిర్దేశించిన ప్రాంతాల్లో ఫ్లెక్సీలు అందుబాటులో పెట్టాలని సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల పరిరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని దేవాలయం లోపల బయట ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలిగితే సమాచారం అందించే విధంగా అధికారం ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆమె సూచించారు.

ఈ సమావేశంలో డిసిపి సాదనా రశ్మీ పెరుమాళ్, డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటి, ఆర్ అండ్ బి ఈఈ, దేవాదాయ, పోలీస్, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, విద్యు త్, ఫైర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటల వల్ల అధిక లాభాలు

**మొదటి పేజీ తరువాయి...**

వంద శాతం రాయితీ వస్తుందన్నారు. ఈ పంటలో అంతరపంటలు సాగుచేసుకోవచ్చన్నారు. ఇది అదనపు ఆదాయం అన్నారు. శనివారం రోజున రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 550 ఎకరాలలో ఫామ్ ఆయిల్ మొక్కలు నాటుతున్నారని తెలిపారు. రైతులు ఆర్టికల్చర్ పంటలు పండించాలని సూచించారు. మనం తినే పంటలను కూరగాయలు పాలు ఇతర ఆహారాలు బయట నుంచి దిగుమతి చేసుకుంటున్నామని మనమే బయటకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలన్నారు. రైతు సంతృప్తిగా ఉంటే ఆ రాజ్యం సంతృప్తిగా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 రోజులలో రైతుల అకౌంట్లో 9000 కోట్లు వేసి ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం నిరూపించారని గుర్తు చేశారు. ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. రైతులు వైవిధ్యమైనటువంటి ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని కోరారు. ఈ పంట కోసం రైతులకు ప్రభుత్వం నుంచి చేయూత అందిస్తుందని తెలిపారు.

**గుడిమల్కాపూర్ మార్కెట్‌ను అజిత్ నగర్ కు తరలించాలి**

ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే యాదయ్య రైతులు కూరగాయలు పండ్లు పూలు తీసుకొని గుడిమల్కాపూర్ మార్కెట్లోకి వెళ్లి విక్రయిస్తున్నారని కానీ అక్కడ దళారుల దోపిడీ ఎక్కువ అవుతుందని తెలిపారు. కావున చేవెళ్ల తాండూర్ పరిగి పశ్చిమ రంగారెడ్డి జిల్లా రైతుల సౌకర్యార్థం గుడిమల్కాపూర్ మార్కెట్ ను మొయినాబాద్ మండల్ లోని అజిత్ నగర్ కు తరలించాలని



మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

**పామ్ ఆయిల్ సాగుకు మంత్రి తుమ్మల ఆదర్శం**

ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ లో భాగంగా రైతు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ పామ్ ఆయిల్ సాగుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శంగా తీసుకొని తన 25 ఎకరాలలో పామ్ ఆయిల్ మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. పామ్ ఆయిల్ మొక్కలు నాటి నీరు పెట్టి పైపాటు ఎరువులు వేస్తే సరిపోతుందన్నారు. నీటి ఎద్దడిని, తెగుళ్లను కూడా తట్టుకుంటుందన్నారు. రైతులు పంటలు పండించడం ద్వారా అడవి పందులు చీడపురుగులతో నాశనం అవుతాయి కానీ ఫామ్ ఆయిల్ సాగుతో ఎలాంటి నష్టం వాటిల్లదని తెలిపారు. కావున రైతులు అధిక లాభాలు వచ్చే ఆర్టికల్చర్ పంటలు పండించాలని, ఫామ్ ఆయిల్ సాగును చేయాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్



చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, షాబాద్ దర్శన్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, మాజీ ఎంపిటీసీ లు గుండాల రాములు, బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, మధుసూదన్ గుప్తా,వెంకటేశం గుప్తా, జహంగీర్, మోహన్ రెడ్డి, లావణ్య శంకర్, రామచంద్రయ్య గౌడ్, కేసారం రమేష్, పడాల ప్రభాకర్, తిప్పని రామ్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, కేసారం శ్రీనివాస్, రాజశేఖర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, నరేందర్, సత్తయ్య, మల్లేష్, నరేందర్ గౌడ్, రవీందర్, రమేష్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, లియాకత్, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీవీ మన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టం

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**సికింద్రాబాద్/ కంటోన్మెంట్, జూన్ 28 (ప్రజాజ్యోతి):** పీవీ నర్సిహరావు మన రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. శనివారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డు పీవీ మార్గ్ లో గల పీవీ జ్ఞాన్ భూమిలోని పీవీ నరసింహారావు సమాది వద్ద పుష్పాంజలి ఘటించి ఆయన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో అనేక సంస్కరణలకు ఆధ్యుడు పీవీ అని, రాష్ట్రంలో మంత్రిగా పనిచేసినప్పుడు కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసినప్పుడు కానీ ఆయన తీసుకు వచ్చిన సామాజిక విద్యా సంస్కరణలు ఈ సమాజానికి పెద్దఎత్తున ఉపయోగపడుతున్నాయన్నారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ తీసుకువచ్చిన, భూ సంస్కరణలను ముఖ్యమంత్రిగా అమలు చేసి సమసమాజ స్థాపనకు పునాది వేసిన గొప్ప పరిపాలనా దక్షుడని కొనియాడారు. సమాజంలో అసమానతలు లేకుండా చేయాలని, ఎవరు ఆలోచించినా వాటికి పునాదులుగా దీని వేసిన మార్గదర్శకంగా నిలబడతాయన్నారు. భారతదేశంలో మొట్టమొదటి మానవవనరుల శాఖ మంత్రిగా దేశవ్యాప్తంగా ఒకేరకంగా విద్యాబోధన ఉండాలనే ఉద్దేశ్యంతో నెలకొల్పిన పాఠశాలలు, యూనివర్సిటీలలో విద్యాబోదన పారదర్శకంగా ఉండాలని విద్యాపరంగ పలు సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. దేశం ఆర్థికంగా, రాజకీయంగా సంక్షోభ సమయంలో ఉన్న సమయంలో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఆ సమస్యలన్నింటిని కూడా ఎంతో సున్నితంగా పరిష్కరించిన గొప్ప ప్రధానని కొనియాడారు. దేశ ఆర్థిక పరిస్థితి ఉన్నభిన్నమైన పరిస్థితిలో దేశంలో ఉన్న బంగారాన్ని తాకట్టు వెట్టి ఆర్థిక పరి స్థితిని గాడిలో పెట్టి ఆ బంగారాన్ని తిరిగి తీసుకువచ్చారన్నారు. దీని నరసింహ రావు అమలు చేసిన భూసంస్కరణల వల్ల పంచినటువంటి దాదాపు 24 లక్షల ఎకరాల భూములు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో గత పదేళ్లలో పేదల దగ్గర నుండి అన్యాక్రాంతమై, గత ప్రభుత్వం వారి వద్ద నుండి లాక్కొని రకరకాలుగా వారిని ఇబ్బందులకు గురి చేసిన పరి స్థితులను గమనించిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అమలు చేయడం కోసం ధరణిని రద్దు చేసి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి పీవీ కన్న కలలను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందనీ, పీవీ చూపిన మార్గాన్ని ప్రజా ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు

**బహుభాషా కోవిదుడు దీని నర్సింహరావు డాక్టర్ లక్ష్మణ్**

భారతదేశ ముద్దుబిడ్డ, దక్షిణ భారత దేశం నుంచి తొలి ప్రదాని, దాని గొప్ప ఆర్థిక వేత్త, బహుభాషా కోవిదుడు, భారతరత్న పీవీ నర్సింహరావు అని వారి 104వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరపున దీనికి నివాళులని రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పీవీ సమాది వద్ద పుష్పాంజలి ఘటిం అనంతరం డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోదీ పీవీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారని వివరించారు. ఐదు దశాబ్దాలుగా అజాత శత్రువగా శాసన. సభ్యుడుగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్ల పాటు విజయవంతంగా నడిపారని కొనియాడారు. వారి సేవలను పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం వారిని భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించుకున్నదని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు వారి సేవలను విస్తరించి రాజకీయంగా ఇబ్బందులకు, ఇక్కట్లకు గురి చేశారన్నారు. చివరికి దేశ ప్రధానులకు లభించే గౌరవాలను లభించకుండా వరికి ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి కూడా రాకుండా అడ్డుకున్న విషయాన్ని తెలం గాణ ప్రజలను, దక్షిణాది ప్రజలను అవమానపరి చినట్లుగా చేశారన్నారు. రాజకీయాలలోకి రావాలనుకునే యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రులు.. పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఈటల రాజెందర్, మల్లు రవి, డికె ఆరుణ, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మాజీ ఎంపీలు వి.హనుమంత రావు, అంజన్ కుమార్ యాదవ్, బూర నర్సయ్య గౌడ్, కె.కేశవ రావ్, మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళా భరణం కృష్ణమోహన్ రావు దైవజ్ఞ శర్మ, పీవీ కుటుంబ సభ్యులతో పాటు పలువురు దీని అభిమానులు పాల్గొన్నారు.

## పర్యావరణమే ప్రాణకోటికి

# మూలాధారం

**శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్**



అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 28 (ప్రజా జ్యోతి) పర్యావరణానికి ఆధునిక జీవన విధానం ఆటంకం కాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని, ఇందుకు చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరూ కృషి చేయాల్సినఆవశ్యకత ఎంతైనా ఉన్నదని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. శనివారం రోజు హయత్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా బ్రాంచ్ ఆవరణలో నిర్వహి ంచిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆవరణ వ్యవస్థలో చెట్టుది ప్రథమ స్థానం అని, చెట్టు లేకుండా వాతావరణం లేదని, వాతావరణం లేకుండా జీవం లేదని, అందుకే ఈ గొలుసు కట్టు బంధాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనిషికి ఏర్పడిందని తెలియజేశారు.తప్పనిసరైై ఒక చెట్టును నరకవలసి వస్తే మరో పది చెట్లను పెంచడం బాధ్యతగా తీసుకోవాలి.

అడవుల శాతం 65 శాతానికి మించి ఉన్నప్పుడే జీవావరణ వ్యవస్థ భద్రంగా ఉంటుంది. పెద్ద పెద్ద జంతువులు మొదలు క్రిమి కీటకాల వరకు ఒకదాని మనుగడ ఒకదానిపై ఆధారపడి ఉంది. అందులో మనిషి కూడా ఉన్నాడు. అయితే చెట్టు కేవలం కార్బన్ డయాక్సైడ్ తీసుకొని ఆక్సిజన్ ఇవ్వటమే కాకుండా ఆధునిక మనిషి విలాసమైన జీవితానికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది. పళ్ళు, ఫలాలు,కలపా, కాగితం, రబ్బరు, ఔషధాలు మొదలగు వాటికి అడవులు నరకడం అవసరమే అయినప్పటికిని వాటికి రెట్టింపు స్థాయిలో మొక్కలు నాటవలసిన అవసరం ఉంది.. మనం ఈ కర్తవ్యాన్ని ఒక అలవాటుగా మార్చుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. అందుకే పిల్లలు మొదలు పెద్దల వరకు దీనిని అందరు బాధ్యతగా గుర్తించాలి. నేటి తరం చేస్తున్న తప్పులకి రేపటి తరం బలి కాకూడదు అన్న విషయం మనం తెలుసుకోవాలి. అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ రక్షణ బాధ్యతను తెలియజేస్తూ విద్యార్థులు వేసిన చిత్రాలు అందరిని ఆకట్టుకున్నాయి. మంచి చిత్రాలను పోటీకి తీసుకొని వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. అంతేకాక విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక మొక్కను తీసుకొచ్చి నాటడం జరిగింది.విద్యార్థులు సామూహికంగా చేసిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్మయితోపాటు కోఆర్డినేటర్స్ రవి,జితేందర్ , ఆర్ ఐ వెంకట్ రెడ్డి, ఏవో శేఖర్, వైస్ ప్రిన్సిపల్ సంతోష్, డీన్ ఉమాకాంత్, ఇన్చార్జ్ రాజశేఖర్, అరుణ తోపాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెక్కులూడిపోతున్న పాఠశాల తరగతి గదులు

**మరమ్మతులు చేస్తేనే మరికొన్ని రోజులు**

**1991లో అదనపు తరగతి గదుల ప్రారంభం**





తాండూర్ జూన్ 28 ప్రజా జ్యోతి:- తాండూర్ మండలం జినుగుర్తి ప్రాథమిక పాఠశాల తరగతి గదిలో ఓ భవనం పైకప్పు పెచ్చులుడిపోతుంది. 1991 సంవత్సరంలో అప్పటి అటవీ శాఖ మంత్రి స్వర్గీయ చంద్రశేఖర రావు చేతుల మీదుగా ఈ తరగతి గదులను ప్రారంభించారు. నేటికీ 35 సంవత్సరాలు గడుస్తుంది. ఇక్కడ చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు ఉన్నప్పటికీ పైకప్పు పెచ్చులు ఊడటంతో వర్షాలు కురిసిన సమయంలో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు నాగప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు చెప్తున్నారు. శనివారం రోజు తాండూరు మండల పరిషత్తు మాజీ అధ్యక్షుడు ( ఎంపీపీ) పట్లోళ్ల రామలింగారెడ్డి, పాఠశాల తరతి తరగతి గదిలోని పైపప్పు ఊడి పోవదన్ని స్వయంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో విద్యా కమిటీ చైర్మన్గా ఉన్న సమయంలో ఈ తరగతి గదులను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి చంద్రశేఖర రావు ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం పైకప్పులు ఊడి పోయే స్థాయిలో ఉండడంతో మరమ్మత్తుల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతోపాటు స్థానిక ప్రధానోపాధ్యాయుడు నాగప్ప ఉన్నారు.

## అన్నపూర్ణ కేంద్రాల పేరు మార్పు మంచి పద్ధతి కాదు

**అన్నపూర్ణ అంటే ఆకలి తీర్చే అమ్మలాగ అని ప్రతి తెలుగోడి సెంటిమెంట్**

**పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**



నందిగామ, జూన్ 28(ప్రజాజ్యోతి): ప్రతి తెలుగు వారు అనపూర్ణ అనే పేరును ఒక పేరులా కాకుండా ఆకలి తీర్చే అమ్మలాగా భావిస్తారని అలాంటి సెంటిమెంట్ ఉన్న అన్నపూర్ణ కేంద్రాల పేరును మార్చి ఇందిరమ్మ క్యాంటీన్లుగా పేరు పెడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్ణయం సరైంది కాదని గత కొంతకాలం నుండి హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ భోజన కేంద్రాల ద్వారా ఎంతో మందికి 5 రూపాయలకే భోజనం అందించిందని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. ఈ రేవంత్ ప్రభుత్వానికి పేర్లు మార్చడం,విగ్రహాలు మార్చడమే సరిపోయిందని ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఇలా పేర్లు మార్చడం సరైంది కాదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.

## ఘనంగా నల్ల పోచమ్మ కుంభాబిషేక మహోత్సవం

**కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న జంపన ప్రతాప్..**



తిరుమలగిరి జూన్ 28 (ప్రజాజ్యోతి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ రసూల్ పురాలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయం కుంభాభిషేక మహోత్సవం శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఆలయంలో నిర్వహించిన అభిషేకం ,మండప దేవత పూజలు,గణపతి,చండి హెూమాలు, రుద్రహ వనం,మంగళ హారతి,తీర్థప్రసాద వితరణ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు సుఖఃశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ రఘురామన్,అధ్యక్షులు ఎం శ్యాం,శ్రీహరి, గోపాల్, సుదర్శన్,శ్యాం రాజ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన హైస్కూల్ విద్యార్థికి ప్రావీణ్య పురస్కార్ అవార్డు

**నవీన హై స్కూల్ ప్రిన్సిపల్ డీవీ నరేష్ రాజ్ కు విశేష పురస్కార్ అవార్డు**

**ప్రిన్సిపల్ మరియు విద్యార్థికి అభినందించిన నవీన హైస్కూల్ యాజమాన్యం**







కొడంగల్ జూన్ 28 ప్రజా జ్యోతి న్యూస్ : జాతీయ సెమ్స్ ఓలంప్యాడ్ పరీక్షలో స్టేట్ ర్యాంకు సాధించిన నవీన ఆదర్శ విద్యార్థి హారిక.. జాతీయ సిమ్స్ ఓలంపాడ్ ఫౌండేషన్ వారు మార్చ్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఒలంపాడు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈరోజు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన ఆడిటోరియంలో సిమ్స్ ఫౌండేషన్ డైరెక్టర్, రామ్ చందర్ రెడ్డి , ట్రస్ట్ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ .ఎన్ రెడ్డి , స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించిన నవీన ఆదర్శ విద్యార్థిని హారికను ప్రావీణ్య పురస్కార్ అవార్డు ,మమెంటో, మెడల్ , శాలువాతో సన్మానించి అభినందించారు. అలాగే స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజును విశేష పురస్కార్అవార్డుతో ,సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో. సిమ్స్ ఫౌండేషన్ డైరెక్టర్, రామ్ చందర్ రెడ్డి , ట్రస్ట్ మా స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ ఎన్ రెడ్డి , వివిధ పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ పాఠశాలలో ఘనంగా సెయింట్ పీటర్స్ డే..

**విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ టిఎ రెడ్డి.**



**తిరుమలగిరి జూన్ 28 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ బోయినపల్లి సీతారాంపురంలోని సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో సెయింట్ పీటర్స్ డే దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ విన్సెంట్ ఆరోక్య దాస్ మాట్లాడుతు మనపై మనమే విశ్వాసం పెంచుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.పవిత్ర గ్రంథ పఠనం,విద్యార్థులు స్వరచించిన హృద్యమైన గీతం,అదేవిధంగా 9వ తరగతి విద్యార్థులు యాంకర్డ్ ఇన్ వాల్యూస్,డిస్ట్రాక్షన్ టు డివైన్ డైరెక్షన్ అనే అనే థీమ్ కార్యక్రమంలో అద్భుతం అని అభినందించారు.బాలే,మైమ్,మోనోలాగ్ ల సమ్మిళితంగా రూపొందించిన ఈ ప్రదర్శన విద్యార్థుల పట్ల విశ్వాసం ,విలువలు,వ్యక్తిత్వ నిర్మాణం అంశాలను ప్రతిబింబించిందని,విద్యార్థుల సృజనాత్మకతను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ప్రతి అంశంలో విశ్వాసాన్ని జీవితంలో ఆచరించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థుల విలువలపైన ప్రతిజ్ఞ,బహుమతుల ప్రదానం, తల్లిదండ్రుల ప్రశంసలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ చైర్మన్ టి బాల రెడ్డి,కరస్పాండెంట్ టిఎ రెడ్డి,డైరెక్టర్ టి అరుణ రెడ్డి ప్రిన్సిపల్ కె సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంతేరా కిచెన్ కొత్త అవుట్‌లెట్ ప్రారంభం

**ఆరో బ్రాంచ్‌ను ప్రారంభించిన సంస్థ ఎండీలు కోట విజయ రెడ్డి, నారాయణ రెడ్డి, సౌమిత్ రెడ్డి**



**హైదరాబాద్, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లో మంచి తెలుగు వంటకాలకు, ఆహ్లాదకరమైన డైనింగ్ అనుభవాలకు పేరుగాంచిన అంతేరా కిచెన్, బార్ ను నగరంలో తమ ఆరో బ్రాంచ్‌ను అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవానికి అంతేరా భాగస్వాములు, మేనేజింగ్ డైరెక్టర్లు విజయ రెడ్డి కోట, నారాయణ రెడ్డి కోట, సౌమిత్ రెడ్డి కోట హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అంతేరా కిచెన్ రుచులు, సంస్కృతి కలగలిసిన ఒక అద్భుతమైన ప్రదేశం అన్నారు. అంతేరా పేరులోనే దాని ప్రత్యేకత ఉందన్నారు. ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల పేర్ల మొదటి అక్షరాలతో ఏర్పడిన ఈ పేరుకు తగ్గట్టుగానే, ఈ బ్రాండ్ తెలుగు వంటకాల సంప్రదాయాలపై అపారమైన ప్రేమను కలిగి ఉందన్నారు. మదీనగూడలోని కొత్త బ్రాంచ్ కూడా ఈ ఈ వారసత్వాన్ని కొనసాగిస్తోందన్నారు. ఇక్కడ మూడు తెలుగు ప్రాంతాల ప్రసిద్ధ, ఎన్నో ఏళ్లుగా ఆదరణ పొందుతున్న వంటకాలను ఒకేచోట చేర్చి, ఆధునిక, ఆహ్లాదకరమైన వాతావరణంలో అందిస్తున్నట్లు చెప్పారు.

# ప్రాణ రక్షణకు హెల్మెట్ ధరించండి




**వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 28 (ప్రజా జ్యోతి)** మానవ శరీరంలో తల చాలా సున్నిత భాగమని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇతర అవయవాలకు గాయాలైన పెద్ద ప్రమాదం ఉండదని కానీ తలకు ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని,ఇంటి యజమానికి ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసేందుకు హస్తినాపురం లోని సిగ్నల్ వద్ద హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు ట్రాఫిక్పోలీసులు అవగాహన కల్పించారు.ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ ధరించకపోతే చలాన్లు వేస్తారేమోనని భయంతో కాకుండా,హెల్మెట్ తన ప్రాణాలకు రక్షణగా ఉంటుందని భరోసాతో హెల్మెట్ ధరించాలన్నారు.ఈ సందర్భంగా హెల్మెట్స్ ధరించకుండా రోడ్లపై రాకపోకలు కొనసాగిస్తున్నా వాహనదారులకు అవగాహన కల్పించి వారి చేత కొత్త హెల్మెట్ కొనుగోలు చేయించి వాహనదారులను పంపించారు

వాహనదారుల రక్షణ కోసమే ట్రాఫిక్ పోలీసులు ఉన్నారని,వాహనదారులకు ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా వారి గమ్యానికి చేరుకోవాలన్నదే ట్రాఫిక్ పోలీసుల కర్తవ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పి శ్రీకాంత్,ఏఎస్ఐ లు శివకుమార్,సరస్వతి ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్‌కు విరాళం అందజేసిన ఎమ్మెల్యే




**లయన్స్ క్లబ్ కు విరాళాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్...**

**కంటోన్మెంట్/సికింద్రాబాద్. జూన్. 28(ప్రజా జ్యోతి)** కంటోన్ మెంట్ నియోజకవర్గం న్యూ బోయినపల్లి,పెన్షన్ లేన్,వాలీబాల్ గ్రౌండ్ లో ఈ నెల 30న శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.ఆయన మాట్లాడుతు లయన్స్ క్లబ్ మారేడ్ పల్లి సహకారంతో ఈ మెగా హెల్త్ క్యాంపులో పేద ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు,కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నామని,అదేవిదంగా మందులు పంపిణీ కూడా అందజేస్తామని,అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ప్రస్తుత పరిస్థితులలో వైద్యం ఎంతో ఖరీదైందని,కంటోన్మెంట్ లో ఎక్కువ మంది పేద ప్రజలే ఉన్నందున వారికి ఉచితంగా వైద్య చికిత్సలు అందించడానికి ఈ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని కంటోన్మెంట్ ప్రజలంతా ఉపయోగించుకోవాలని,కంటి ఆపరేషన్ ల కోసం లయన్స్ క్లబ్ మారేడ్ పల్లికి ఎమ్మెల్యే విరాళం అందజేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**నార్త్ జూన్ ట్రాఫిక్ ఎసిపి శంకర్ రాజు..**



**వివరాలు తెలుపుతున్న ఎసిపి శంకర్ రాజు.**

**తిరుమలగిరి జూన్ 28 (ప్రజా జ్యోతి)** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని నాకు ట్రాఫిక్ ఎసిపి శంకర్ రాజు తెలిపారు.ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు తిరుమలగిరి ట్రాఫిక్ సిఐ ఎల్ మధుబాబు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్,అదేవిధంగా స్పెషల్ డ్రైవ్ లో బాగంగా ప్రత్యేకంగా పాఠశాలల బస్సులు,ఆటోలను తనిఖీ చేసినట్లు తెలిపారు.ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులను,వివిధ పాఠశాలల వాహనాలను,మద్యం సేవించి నడిపే డ్రైవర్ లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.28మంది వ్యక్తులను నాంపల్లి కోర్టులో హాజరు పరచగా వివరాలు పరిశీలించిన న్యాయమూర్తి 20మంది ఈ వ్యక్తులకు జరిమానాలు విధించి,మిగతా 8మంది వ్యక్తులకు జరిమానాలు విధించి జైలుకు తరలించామని,వీరిలో 4వ్యక్తులకు 6నెలలు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ రద్దు చేశారని ఎసిపి తెలిపారు.తమ పిల్లలను పాఠశాలలకు పంపించే తల్లిదండ్రులు పాఠశాలల బస్సుల డ్రైవర్లపై నిఘా ఉంచాలని ఏమైనా అనుమానాలు వచ్చినట్లయితే స్థానిక ట్రాఫిక్ పోలీసులకు,ఆయా పాఠశాలల యాజమాన్యాలకు తెలియజేయాలని సూచించారు.జైలుకు వెళ్లిన 8మందిలో శంకర్ నాగరాజు,పాండు గౌడ్, ఎండి వాజిద్,ఎండి ఇజియాజ్,ఇర్షాద్,వేణుగోపాల్,రాజ్ కుమార్ లు ఉన్నారు.

## హైదరాబాద్‌కు చెందిన సుపాసాక్ ఆధునిక కాలానికి

# తగ్గట్టుగా బ్యాక్‌ప్యాక్‌లను ఆవిష్కరిస్తోంది

**తాజా ఆవిష్కరణ: దొంగతనం నిరోధక (యాంటీ థెఫ్ట్) హార్డ్ షీల్డ్ బ్యాక్‌ప్యాక్**



**శేరిలింగంపల్లి,జూన్ 28 (ప్రజాజ్యోతి):** బ్యాక్‌ప్యాక్ అనగానే మనకు సాధారణంగా ఊహే వస్తుంది. కానీ, సుపాసాక్ రూపొందించిన బ్యాగ్‌ని చూస్తే ఆ ఊహ మారిపోతుంది. ఇది ఒక సాధారణ బ్యాగ్ కాదు, ఇది ఆధునిక జీవితానికి అవసరమైన ఒక ముఖ్యమైన భాగంగా మారింది.

హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న సుపా సాక్ అనే సృజనాత్మకత తో కూడిన బ్యాక్ ప్యాక్ తయారీ సంస్థ, టెకీలూ, ప్రయాణికులూ, ల్యాప్ టాప్ మోస్తున్న ప్రొఫెషనల్స్‌కు అవసరమైన కొత్త తరహా బ్యాక్‌ప్యాక్‌లను రూపొందించి మార్కెట్లోకి తీసుకొచ్చింది.యాంటీ థెఫ్ట్ హార్డ్ షీల్డ్ బ్యాక్‌ప్యాక్, దొంగతనాన్ని నివారించే బ్యాగు. మీ విలువైన వస్తువులను రక్షించేలా ఆర్మర్ షీల్డ్‌తో తయారు చేయబడింది%అలాగే కాన్వాస్ బ్యాక్‌ప్యాక్‌లు ు పర్యావరణాన్ని ఆదరించే జి ఈ ఎన్ జెడ్ తరం కోసం రూపొందించిన స్టైలిష్, ఈకో-ఫ్రెండ్లీ బ్యాగులు కూడా అందుబాటులో ఉన్నాయి.మా బ్యాగ్‌లు కేవలం మోసేందుకు మాత్రమే కాదు ు పర్సన్, వారి వస్తువులు, మరియు పర్యావరణానికి హాని కలుగకుండా, అని సుపాసాక్ వ్యవస్థాపకులు శ్రీ కిషోర్ కుమార్ చెప్పారు. "ఫంక్షన్(విధులు నిర్వహణ నుండి), ఉపయోగం అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మేము బ్యాగ్‌లను డిజైన్ చేస్తున్నాం," అని ఆయన వివరించారు.సుపాసాక్‌ను ప్రత్యేకంగా నిలబెట్టే అంశాలు ఏంటంటే అత్యాధునిక యాంటీ థెఫ్ట్ డిజైన్: హిడెన్ జిప్‌లు(కనబడనటువంటి జిప్), ట్యాంపర్‌ప్రూఫ్ కాంపార్ట్‌మెంట్స్, హార్డ్ షెల్ శరీరం ు ఈ బ్యాగ్ మీ విలువైన వస్తువులను జేబుదొంగల నుండి రక్షిస్తుంది. ధర సుమారు ₹1000/- మాత్రమే కావడం దీన్ని అందరికీ చేరువ చేస్తోంది.ఫంక్షన్ నుండి ఫ్యాషన్‌కి ు బ్యాక్‌ప్యాక్‌ల ప్రయాణం

బ్యాక్‌ప్యాక్‌లు పాఠశాలల నుంచి ఆర్మీ కిట్‌ల వరకు, ఇప్పుడు బోర్డ్‌రూమ్‌లలోనూ, రన్‌వేల్‌లోనూ, ఇన్‌స్టాగ్రామ్ ఫీడ్‌లలోనూ కనిపిస్తున్నాయి. ఇవి ఇప్పుడు కేవలం ఉపయోగకరమైన వస్తువులు కాదు ు ఇవి ఫ్యాషన్ స్టేట్మెంట్స్, వ్యక్తిత్వానికి ప్రతిబిం బాలు, జీవనశైలి సంకేతాలు.ఇప్పుడు బ్యాక్‌ప్యాక్‌లు మౌంటెనీర్లకు సహచరాలు గానూ,ఆఫీసులకు వెళ్తున్న నిపుణులకు మొబైల్ ఆఫీసులుగానూ మారిపో యాయి. ఇవి ఇప్పుడు పర్యటనలకు, పని జీవనా నికి, మరియు వ్యక్తిత్వానికి ప్రతీకలుగా మారాయి.

## నేడు శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఘటాల ఊరేగింపు



**సికింద్రాబాద్/ కంటోన్మెంట్, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ లో శ్రీ ఉజ్జయిని మహాకాళి బోనాల ఘతోత్సవం నేడు అంగరంగ వైభవంగా మొదలుకానుంది.ఆదివారం అమ్మవారికి ఎదురుకోళ్ళ కార్యక్రమం వైభవంగా జరగనుందని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి గుత్తా మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఆయన ఆలయ అనువంశిక ధర్మకర్తలు సురిటి కామేశ్వర్ ముదిరాజ్, రామేశ్వర్ ముదిరాజ్ లతో కలిసి కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఘటం ముస్తాబు చేసేందుకు బంగారు ఆభరణాలు అప్పగిస్తారని ఈవో మనోహర్ రెడ్డి వెల్లడించారు. మధ్యాహ్నం 2:30కి మంత్రులు వచ్చి ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారన్నారు. జూలై 13 న బోనాల పండుగ సందర్భంగా ఉదయం 3:30 కి మంత్రులు పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖలు మొదటి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అదే రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని ఈఓ గుత్తా మనోహర్ రెడ్డి, చైర్మన్ రామేశ్వర్లు వెల్లడించారు. భద్రతా దృష్ట్యా ఆలయంలో 30 సి సి కెమెరాలు ఉన్నాయని, అలాగే ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 7 కెమేరాలను అమర్చారని వారు చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ఘనంగా చేస్తున్నామని వివరించారు.

## ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య



**శామీర్ పేట్,జూన్ 28,(ప్రజాజ్యోతి)**ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్ కు చెందిన అప్సర్ ఆలం (36) గత కొన్ని నెలలుగా శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు చింతలపల్లి పురపాలక సంఘం కేంద్రంలో పాన్ షాప్ నిర్వహిస్తూ, అద్దె ఇంట్లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు . కాగా శనివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో మృతి దేహాన్ని దించి పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. కుటుంబ భారము, ఆర్థిక సమస్యలు ఆత్మహత్య కారణం కావచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**1.సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోర్డు సభ్యురాలు.**

**2.భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.**

**తిరుమలగిరి జూన్ 28 (ప్రజాజ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 3వ వార్డు,కారానా మసీదు ప్రాంతంలో 56లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అభివృద్ధి నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే శ్రీగణేష్,కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు నర్మద లు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని అందుకే కంటోన్మెంట్ అభివృద్ధికి సకాలంలో కావలసిన నిధులు కేటాయిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలోని వార్డులలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు.నిధులు సకాలంలో మంజూరు అవుతున్నందున అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పనులు వేగవంతంగా పూర్తిచేయాలని,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.బోర్డు నామినేటెడ్ సభ్యురాలు మాట్లాడుతు నియోజకవర్గ అభివృద్ధికి పార్టీల కతీతంగా కృషి చేస్తున్నామని అన్నారు .ఎంపి,ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు.అదేవిదంగా 6వ వార్డు అంబేద్కర్ నగర్ లో నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే,బోర్డు సభ్యురాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాజు,లక్ష్మి, మధు,పద్మ, పలువురు కాంగ్రెస్ నాయకులు,స్దానికులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదే శివ చౌదరి**



**కూకట్ పల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** మహా న్యూస్ ఛానల్ పై బిఆర్ఎస్ పార్టీ అల్లరి ముక్కలు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదే శివ చౌదరి అన్నారు. టీ న్యూస్ జర్నలిస్టు స్వేచ్ఛ వర్ణానికి గల కారణాలు వెలుగులోకి తీసుకురావాలని కోరుకుంటూ, వారి మరణానికి న్యాయం జరగాలని వాస్తవాలు బయటికి రావాలని దీన్ని కూడా మీడియాపై దాడిగానే పరిగణించి భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు వారిని కోరుతున్నాం అని జర్నలిస్టులకు రక్షణ అవసరమని గాదే శివ చౌదరి అన్నారు.

# గతంలో గడీల పాలన ఇప్పుడు ప్రజాపాలన

**మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**



**శామీర్ పేట్, జూన్ 28,(ప్రజాజ్యోతి)** గత ప్రభుత్వానికి గడీల పాలన అయితే.. మా ప్రభుత్వానికి ప్రజా పాలన అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు ప్రజల వద్దకే ప్రజా పాలనలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దెమర్రి గ్రామానికి చెందిన ముక్కెర్ల శేఖర్ యాదవ్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన యాభై అయిదు వేల రూపాయల చెక్కును అతని ఇంటి వద్దకే వెళ్లి అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలోని పాలకులు లోపల బందించుకొని గడీల పాలన చేస్తే....మా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అన్నట్లు ముఖ్యమంత్రి ప్రజలతో మమేకమై ప్రజాపాలన చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్, పెద్దిరెడ్డి, వెంకట్ రెడ్డి,పశుపర్తి శ్రవణ్ కుమార్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తునికి వెంకటేష్,నల్ల ప్రభాకర్ రెడ్డి, సామల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం ప్రకటించిన పట్నం అవినాష్ రెడ్డి



**షాబాద్ జూన్ 28(ప్రజా జ్యోతి)** షాబాద్ మండలంలోని మన్మరి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి తన వంతుగా రూ.2 లక్షలు విరాళం ప్రకటించారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మన్మర్రి గ్రామస్తులు అవినాష్ రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్లన్న గారి శ్రీనివాస్ రెడ్డి, రాములు, కావలి యాదయ్య, కందివనం అనంతయ్య గౌడ్, నర్సింలు,వెంకటేష్ గౌడ్, తదితరులున్నారు

## శంషాబాద్‌లో గుట్టు చప్పుడు కాకుండా

# గంజాయి మొక్కలు పెంపకం

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన స్థానికులు**

**ఇంటి యజమాని తారకేశ్వర్ సింగ్ పై కేసు నమోదు, అరెస్ట్**



**రాజేంద్రనగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి)** ఓ ఇంట్లో కూరగాయల మొక్కలతో పాటు గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊట్ పల్లిలో చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26వ తేదీన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊట్ పల్లి గ్రామంలోని డైమండ్ ఎస్టేట్ కాలనీలో నివాసముంటున్న వ్యక్తి కూరగాయల మొక్కలతో పాటు గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ పోలీసులు గంజాయి మొక్కలు పెంచుతున్న ఇంటిని పరిశీలించగా అందులో ఇంటి యజమాని తార్కేశ్వర్ సింగ్ ఇంటి పరిసర ప్రాంతాల్లో అక్రమంగా రహస్యంగా గంజాయి మొక్కలను కూరగాయల ముడక్కలతో పాటు సాగు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇంటి యజమాని తారికేశ్వర్ సింగ్ ను అరెస్టు చేసి పూర్తిస్థాయిలో విచారించగా గత కొంతకాలం క్రితం బీహార్ రాష్ట్రం నుంచి శంషాబాద్ కు వలస వచ్చి అతని కుటుంబం శంషాబాద్ పట్టణంలోని కోమటి బస్తిలో నివాసం ఉన్నారు. నిందితుడు బీహార్ రాష్ట్రం దర్భంగా జిల్లా సిసో గ్రామానికి చెందిన వాడిగా వెల్లడించారు. కూలి పని చేస్తూ చాలా సంవత్సరాల నుండి కైని, గుట్కా,జర్ద తినడం అలవాటు ఉంది ఏడాది క్రితం శంషాబాద్ లోని మధుర నగర్ కాలనీలోని స్ట్రీట్ నంబర్ 5 వద్ద సాయిబాబా హెూటల్ పేరుతో ఓ కర్రీ పాయింట్ ప్రారంభించాడు. అక్కడ పని చేస్తూనే ఎనిమిది నెలల క్రితం అతను తన కుటుంబ సభ్యులతో కలిసి ఊట్ పల్లి గ్రామంలో కోటేశ్వరరావు అనే వ్యక్తి నుండి ఇంటిని కొనుగోలు చేసి అక్కడికి వచ్చారు. నాలుగు నెలల క్రితం ఒక రోజు





సాయంత్రం వేళలో అతను తన కర్రి పాయింట్ నుండి ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు రాల్లగూడ ఔటర్ రింగ్ రోడ్డు బ్రిడ్జి కింద ఏదో నమ్ములుతున్నట్లు గుర్తించాడు.



దానికోసం వారిని తనకు ఇవ్వాలని అడిగాడు అప్పుడు ఆ వ్యక్తులు ఇతనికి ఇవ్వడంతో గుట్కా, కైని, జర్ద కన్నా ఇది రుచికరమైన దిగా భావించాడు. ఆ తర్వాత అతను ఆ వ్యక్తులు ఇది ఎక్కడ లభిస్తుందో తెలుపాలని వారిని అడగడంతో రోజు ఇదే సమయానికి ఇక్కడికి వస్తే నీకు దొరుకుతుందని తెలుపడంతో రోజు రాళ్ల కూడా ఔటర్ రింగ్ రోడ్ బ్రిడ్జి వద్దకు వెళ్లి గంజాయి సేవించేవాడు. బయటకు వెళ్లకుండా తన ఇంట్లోనే మొక్కలు పెంచుకోవాలని నిర్ణయించుకొని గంజాయి మొక్కలను పెంచుతూ వాటి ఆకులను తింటూ మత్తులోకి జారుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు దీంతో శనివారం నిందితుడు తారకేశ్వర్ సింగ్ ను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు సిఐ నరేందర్ తెలిపారు.

# మాస్కోలో జూలై 5 నుంచి 13 వరకు భారత్ ఉత్సవ్

**శేరిలింగంపల్లి,జూన్ 28 (ప్రజాజ్యోతి):** భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలు చాటి చెప్పే ఉద్దేశంతో మాస్కో నగరంలోని ప్రముఖ మనేజ్నాయ స్క్వేర్‌లో సమ్మర్ ఇన్ మాస్కో ప్రాజెక్టులో భాగంగా జూలై 5 నుంచి 13వ తేదీ వరకు భారత్ ఉత్సవ్ – ఫెస్టివల్ ఆఫ్ ఇండియా జరగనుంది.ఈ ఉత్సవాన్ని మాస్కో ప్రభుత్వంతో కలిసి రష్యాలోని భారత రాయబార కార్యాలయం నిర్వహిస్తోంది.ఈ ఉత్సవ ప్రాంగణాన్ని వందలాది మొక్కలతో అలంకరించనున్నారు.ఉత్సవ సమయంలో ప్రత్యేక స్టాల్స్‌లో భారతీయ సంప్రదాయ వంటకాలు భోజనప్రియులను నోరూరించనున్నాయి.ఈ ఉత్సవంలో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి.నృత్య ప్రదర్శనలు,డాన్స్ మాస్టర్ క్లాసులు, హిందీ భాషా పాఠాలు తదితర ఎన్నో ఉన్నాయి.ప్రతి రోజు ఉదయం,సాయంత్రం సమయంలో రష్యన్, భారతీయ కళాకారుల బృందాలు వేదికపై ప్రదర్శనలు ఇవ్వనున్నాయి. విదేశీ కళాకారులు సృజనాత్మక వర్క్‌షాప్‌లు నిర్వహిస్తారు. ఉదాహరణకు..

ఈ వర్క్‌షాప్‌లో సందర్శకులు తబలా వాయిద్యాన్ని వాయించే అవకాశం కలుగుతుంది.కథక్, కూచిపూడి నృత్య శైలులలో



కీలకమైన కదలికలను నేర్చుకోవచ్చు. హిందీ పాఠాలు కూడా అందుబాటులో ఉంటాయి.

భారత్‌లోని వివిధ ప్రాంతాల కళాఖండాలను ప్రదర్శించే ఒక ప్రత్యేక ప్రదర్శన కూడా మనేజ్నాయ స్క్వేర్‌లో ప్రారంభం కానుంది. మాస్కో, భారత్ వ్యాపారం,సృజనాత్మకత, పర్యాటకం తదితర రంగాలలో పరస్పర సహకారంతో ముందుకు సాగుతున్నాయి.రష్యా రాజధానిని సందర్శించే సీఐఎస్ యేతర దేశాల పర్యాటకులలో భారత్ రెండో స్థానంలో ఉంది.

# శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ నుంచి పోటీకి రవీందర్ యాదవ్

**పదవులు ఆశించి వచ్చిన వారంతా పార్టీ మారారు**

**విద్యార్థి దశ నుంచే గులాబీ జెండా పట్టాము**

**ఎన్ని కష్టాల్నైనా ఎదుర్కున్నాం.. భవిష్యత్ లోనూ ఎదుర్కొంటాం**

**కేటీఆర్, హరీష్ రావుకు అత్యంత సన్నిహితుడు**

**శేరిలింగంపల్లిలో పార్టీని బలోపేతం చేస్తున్నాం**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం**





**శేరిలింగంపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి):** అధికారం ఉంటే అందరూ చుట్టాలే.. ఒక్కసారి అధికారం పోతే అందరూ పరాయి వాళ్లే అని ఎప్పుడూ నిరూపిస్తూ ఉంటుంది. అచ్చం అలానే శేరిలింగంపల్లిలో పదేళ్ల పాటు సాగింది. భారాస అధికారంలోకి రాగానే చాలా మంది పదవులు ఆశించి, స్వలాభం కోసం వచ్చారు.అన్ని అనుభవించి అధికారం పోగానే కండువా మార్చేశారు. కానీ నేటి భారాస.. నాడు టీఆర్ఎస్ గా ఉద్యమంలోకి వచ్చిన సమయంలో నమ్మి వచ్చిన వారంతా అట్లాగే ఉన్నారు.మధ్యలో వచ్చిన వాళ్లంతామధ్యలోనే వెళ్లిపోయారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పని చేసిన వారంతా పార్టీని అప్పుడు, ఇప్పుడు నమ్మకంగానే పని చేస్తున్నారు. అదే కోవకు చెందుతారు.. శేరిలింగంపల్లి యువనేతగా రాణిస్తున్న రవీందర్ యాదవ్. విద్యార్థి దశ నుంచి గులాబీ జెండా పట్టి ఉద్యమం బాట పట్టారు.

**సేవా కార్యక్రమాల్లో ముందు...**

అప్పటి నుంచి కేసీఆర్ మాటే శాసనంగా పని చేస్తూ వచ్చారు రవీందర్ యాదవ్. పార్టీ నుంచి ఎలాంటివి ఆశించకుండా, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు ఇబ్బందులు పెట్టినా తట్టుకొని నిలబడ్డారు. ఇప్పుడు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజల మనస్సులు గెలుచుకుంటున్నారు. నిత్యం సేవా కార్యక్రమాలతో జనంతో మమేకం అవుతున్నారు. ఇటు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూనే.. అటు పేద విద్యార్థులు, అనాథలు, నిరుపేదలకు తన వంతు సాయం చేస్తున్నారు. తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ ఛైర్మన్ గా ఉన్న రవీందర్ యాదవ్.. వరదలు, విపత్తుల్లో ముందుండి అండగా నిలుస్తున్నారు.

**వివాద రహితుడు.. కేటీఆర్, హరీష్ రావు కవిత కు సన్నిహితులు...**

సీనియర్ నేతగా నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో నిలదీస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే సమస్యల సాధనకు కృషి చేస్తున్నారు. దాదాపు 17 ఏళ్లకు పైగా పార్టీలో వివాదరహితుడిగా రాణిస్తూనే.. ఇటు కేటీఆర్, అటు హరీష్ రావు కవిత కు, అధిష్టానానికి నమ్మిన బంటుగా మెలుగుతూ వస్తున్నారు. పార్టీ ఏ పిలుపు ఇచ్చినా బుజాలపై వేసుకొని ముందు ఉండటమే కాకుండా విజయవంతం చేస్తూ అందరిని ఆకట్టుకుంటున్నారు.

**పార్టీ నిర్ణయమే నా నిర్ణయం రవీందర్ -యాదవ్**

జనం మనస్సులను గెలుచుకుంటూ ముందుకు సాగుతున్న యువనేత రవీందర్ యాదవ్ ను ఈ సందర్భంగా ప్రశ్నించగా పార్టీ ఆదేశిస్తే పోటీకి సై అంటున్నారు.పార్టీ నిర్ణయమే తన నిర్ణయమని వెల్లడించారు. తమ అధినేత కేసీఆర్ ఆదేశిస్తే దేనికైనా సిద్ధమని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రజలు, పార్టీ శ్రేణులు ఈ సారైనా రవీందర్ యాదవ్ కు బీఆర్ఎస్ పార్టీ అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**నూతన విద్యార్థి మంత్రి మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం**

**రిటైర్డ్ ఐఏఎస్ జగదీశ్వర్**








**నందిగామ, జూన్ 28 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఉన్న హిప్పో క్యాంపస్ స్కూల్ 2025-26 విద్యా సంవత్సరానికి కొత్తగా ఎన్నికైన విద్యార్థి మంత్రి మండలిని అధికారంగా నియమించేందుకు ఇన్వెస్ట్ టీచర్ సెర్మనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఎస్ జగదీశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. క్రమశిక్షణ నిజాయితీ మరియు విద్యార్థి నాయకుల భవిష్యత్తు నిర్మాణంలో పాత్ర గురించి విశేషంగా వివరించారు. కొత్తగా ఎన్నికైన మంత్రిమండలి సభ్యులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో భవిష్యత్తు పౌరులు రూపకల్పన కోసం స్కూల్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. నూతన విద్యార్థి మంత్రి మండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో విద్యార్థి నాయకులను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకునే ప్రక్రియను ప్రశంసిస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. నూతన మంత్రి మండల సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నాయకత్వంలో ఆదర్శంగా నిలిచి ఇతర విద్యార్థులకు ప్రేరణగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి లలితారెడ్డి, హిపో క్యాంపస్ ప్రిన్సిపల్ శ్రీమతి జయశ్,రీ శ్రీమతి పూజ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడలను జిల్లాల వారిగా నిర్వహించాలి

**స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు వ్యాయామ టీచర్ల వినతి**

**వ్యాయామ విద్యను మరింత బలోపేతం చేయాలి**



**యాచారం, జూన్ 28 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ ను వ్యాయామ టీచర్ల (పిఈటి, పిడి) సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి సాబేర్ ఆధ్వర్యంలో టీచర్లు మర్యాదపూర్వకంగా కలిసి వినతి అందజేశారు. ప్రధానంగాఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడల నిర్వహణ, వ్యాయామ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి అందజేశారు. అనంతరం సాబేర్ మాట్లాడారు. ఎస్జీఎఫ్ క్రీడలకు ప్రాముఖ్యత నిచ్చేలా పాఠశాల రాష్టస్థాయి క్రీడలు ఉమ్మడి జిల్లాల వారిగా కాకుండా విభజించిన 33 జిల్లాల వారిగా నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఎస్జీఎఫ్ క్రీడల బడ్జెట్ ఎప్పటికప్పుడు విడుదల అయ్యేలా దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు.పీఈటీలకు 12 ఏళ్ల ఇంక్రిమెంట్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మళ్ళీ పిఏటి పరీక్ష నిర్వహించాలనీ లేని క్రమంలో ఎలాంటి పరీక్షలు లేకుండా 12 ఏళ్ల ఇంక్రిమెంట్ ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రైమరీ పాఠశాలల్లోనూ పిఈటిలను నియమించి వ్యాయామ విద్యను బలోపేతం చేయాలని కోరారు. అర్హత ఉండి పిఈటిలుగా మిగిలిపోయిన వారిని పిడిలుగా ప్రమోషన్ కల్పించడంతోపాటు వ్యాయామ టీచర్ల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. నవీన్ నికోలస్ స్పందిస్తూ తన దృష్టికి వచ్చిన సమస్యలన్నీ పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు.

# తుంకుంట లో విషాదం..టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



**శామీర్ పేట్, జూన్ 28,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంకుంట లో విషాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం తూముకుంట మున్సిపాలిటీలోని అంతాయి పల్లి గ్రామానికి చెందిన మంచాల కుమార్ (39) తూము కుంటలో రోడ్డు దాటుతుండగా తుంకుంట నుండీ అల్వాల్ వైపు వెళ్తున్న టీఎస్ 08యుఎల్ 9699 గల టిప్పర్ రోడ్డు దాటుతున్న కుమార్ ను అతివేగం తో ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయలైన కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న శామీర్పేట్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## స్థానిక సంస్థలల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### జాతీయ బీ సీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ



షాబాద్ జూన్ 28(ప్రజా జ్యోతి) చేవెళ్ల,షాద్ నగర్ నియోజకవర్గాల నుంచి భారీగా తరలి వచ్చిన బీ సీ సేన నాయకులు,బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తరువాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని లేదంటే ఉద్యమాలు ఉరూతలు ఊగుతాయి అని ప్రభుత్వానిక హెచ్చరికలు జారీ చేస్తామని హైధరబాద్ లోని అశోక హోటల్ లో రౌండ్ టేబుల్ సమావేశంలో మీడియాతో మాట్లాడిన బర్క కృష్ణ, ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా బీ సీ సేన అధ్యక్షులు సధర్ శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, వివిద్ధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు బీ సీ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఆయిల్ ఫామ్ పంటల సాగును ఉపయోగించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి రవినాథ్

### డ్రిప్ సిస్టం, ఆయిల్ ఫామ్ మొక్కల సాగు పెంపకం




యాచారం, జూన్ 28 (ప్రజాజ్యోతి): ఆయిల్ ఫామ్ పథకం ద్వారా నీటి వసతి కలిగిన రైతులంతా ఆయిల్ పామ్ పంటల సాగును ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ అన్నారు. ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మల్కీజుగుడలో శనివారం రైతు చెనమోని సత్యమ్మ పొలంలో 4.20 ఎకరాల్లో 80 శాతం సబ్సిడీతో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడంతోపాటు డ్రిప్ సిస్టంను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయిల్ ఫామ్ పంటల సాగుతో రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని అన్నారు. మొక్కల్ని విరివిగా పెంచడంతోపాటు సాగుతో మేలైన ఉపయుక్తమైన లాభాలు పొందవచ్చని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు కోసం సబ్సిడీ ద్వారా డ్రిప్ సిస్టంను ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆయిల్ ఫామ్ పంటల సాగులో మొక్కల పెంపకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలోఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్, రైతులు ఉన్నారు.

### 15 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్న

# మొయినాబాద్ తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్

### ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నించిన వ్యక్తిపై కేసు

### కనకమామిడి సర్వే నెంబర్ 510లో మరో 3 ఎకరాలు స్వాధీనం

### ప్రభుత్వ భూములు అమ్మడం,కొనడం నిషేధం



మొయినాబాద్: జూన్ 28 (ప్రజా జ్యోతి ) ప్రభుత్వ భూముల రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని, భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గౌతమ్ కుమార్ మరోసారి హెచ్చరించారు. గురువారం తొల్కట్టలో, నిన్న అజీజ్ నగర్ లో అక్రమ నిర్మాణాలపై



ఉక్కుపాదం మోపిన రెవెన్యూ అధికారులు నేడు కనకమామిడి గ్రామ శివారులో కేతిరెడ్డి మార్గంలో రోడ్డుకు ఆనుకుని ఉన్న సర్వే నెం 510 లో అక్రమంగా ఫెన్సింగ్ వేసి కబ్జా చేస్తున్న సుమారు 15 కోట్ల విలువైన మరో 3 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ విషయం తెలుసుకొని అక్కడికి చేరుకొని జేసీబీ సహాయంతో ఫెన్సింగ్ తొలగించి, ప్రీకాస్ట్ తో నిర్మిస్తున్న రూమ్ పనులను ఆపేసి అట్టి మెటీరియల్ ను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో రెవెన్యూ అధికారుల విధులకు అడ్డుపడుతూ ఏకంగా తహసీల్దార్ పైకి ఇది పట్టా భూమి అని వితండవాదం చేస్తూ అధికారులు అడిగిన ఎలాంటి పత్రాలు చూపించకుండా గొడవకు దిగిన హైదరాబాద్ కి చెందిన ఇబ్రహీం అనే వ్యక్తి పై కేసు నమోదు చేయాలని స్థానిక పోలీసులకు తహసీల్దార్ తెలపగా, వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.స్వాధీనం చేసుకున్న భూమిలో సూచిక బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ ఫెన్సింగ్ వేస్తామని తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం తీవ్ర నేరమని, అసైండ్ భూమిని అమ్మితే, కొంటే పివోటి చట్టం ప్రయోగించి స్వాధీనం చేసుకుంటామని తహసీల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరించారు

## బోనాల ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

### బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి




బాలానగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి) : ఆషాడ మాసంలో జరగనున్న బోనాల జాతరకు ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని తొట్టెల, ఫలహారం బండ్ల ఊరేగింపులలో ఎలాంటి అవంచానియా సంఘటనలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై బాలానగర్ పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో సీఐ నర్సింహా రాజు శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ స%శీ%స్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బొనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని అమ్మవారి స్ఫూర్తితో అందరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. నిర్వాహకులు ప్రతిఒక్కరు మీసేవ ద్వారా తగు అనుమతులు తీసుకోవాల్సిందిగా కోరారు. మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఉండే నిర్వాహకులు తగిన సహకారం అందించాలన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా పటేల్ రెడ్డి, హాజీ మియా, నర్సింహులు, పిఎస్ఐలు వెంకటేశం, వినోద్, ఏఎస్ఐ హనుమయ్య, ఇతర సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, బోనాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మదన్ పల్లిలో మౌలిక వసతుల కల్పనకు కృషి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### మదన్ పల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులకు 40 లక్షల నిధులు మంజూరు

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపిన మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, శ్రీనివాస్, శంకరయ్య



రాజేంద్రనగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి)మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులకు 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు, సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ కు మదన్ పల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, శ్రీనివాస్ శంకరయ్య లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రజలకు కనీస వసతులు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీటి పైపులైన్లు, వీధిలైట్లు లాంటివి ప్రజలకు ముఖ్యమైనవని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు త్రాగునీటి పైపులైన్లు వీధి దీపాలు దాదాపు 70 శాతం మేరకు పూర్తయ్యాయని అన్నారు. మదన్ పల్లి గ్రామంలో నూతనంగా సిసి రోడ్డు వేయడానికి 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అంచలంచలుగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు.మదన్ పల్లి మాజీ వార్డు సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయాలని గతంలో సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ ను కోరడంతో ఇప్పుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వద్దనుండి గ్రామ అభివృద్ధికి సిసి రోడ్ పల్లకి 40 లక్షల రూపాయలను నిధులను మంజూరు చేయించినందుకు ప్రత్యేకంగా గ్రామం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.